The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

౧౯౨౬ ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ " " ౩-౮-౦
విడి ప్రతికి ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) MONDAY 18 9 33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ భాద్రపద బ॥ ౪ సోమవారము ౧౩-౧౧-౧౩౪౨ ఫ. { సంచిక ౩౮

గాంధిమహాత్ముని తీర్మానము

౧ సం॥ రాజకీయదీక్షతో గడపుట

నేను బహుకాలము ప్రజాసేవలో కాలము గడిపియున్నాను. ఇంతవరకును నా కాన్యమును నాకు సుగమముగనే యుండినది. అయితే ఆగస్టు ౨౩ వ తేదీనాడు నేను విడుదలనొందినది మొదలుకొని నాచుట్టు అంధకారము క్రమ్మినట్లున్నది. ఆ హేతువలన నాకు నా కర్తవ్యము స్పష్టముగా గోచరించుటలేదు. ఇప్పటి నా యారోగ్యస్థితిని బట్టిమాచినచో నేను నష్టమైన బలమును తిరిగి పొందుటకు అనేకవారములు పట్టవచ్చును. నాశరీరము పడి మరల బలము చేకూరిన వెంటనే నేను జైలుపాలగుటకై యత్నించినను, లేక మధ్యలో భగ్నమైన ఈ ఒకసంవత్సరపు జైలుకాలము నిర్బంధముతోనే గడపుమనాయని నా ఆలోచనగా యుండెను.

ఎంతోకాలము ప్రార్థించి ఆలోచించిన పిమ్మట నా శిక్షాకాలము ముగియువరకు, అనగా, రాబోవు ఆగస్టు ౩ వ తేదీవరకు, నేను ప్రభుత్వమును కెదురుతిరిగి శాసనోల్లంఘనము చేసి ఖైదీగుటకై యుత్నించరాదని నిర్ణయించుకొంటిని.

నా విడుదల నాకెలుపేయుటనుతో చనిపోతిని తెచ్చిపెట్టినది. అయినను సత్యాగ్రహినగు — అనగా నిజమును కనుగొనుటకై యత్నించువాడను నిదిగర్వముతో ఒప్పుమాటకా — నాకు నా విడుదల తెచ్చిన స్థితిలో జైలుకై మరల ప్రవేశించుటకు దినుని తోచకున్నది. నా దుదలయొక్క ప్రాబల్యోద్దేశ్యమే కైనను నన్ను విడుదలచేసినందుకై నేను తగుదిరావు. ఆ ఉద్దేశముతో దానితో అంగిని పోల్చినను కి దానిని చేయుచు నుబట్టి దానిని పరిశీలించ వలెను. నా నిరయను పూర్చుకొనుటట్లు నిర్బంధము చేయు అపూర్వ స్థితులు ధ్వని తెలిప్ప — అట్టి భయము నాకు పగుతో చుటలేను — నా నాకు శిక్షవిధించినకాలము పూర్తిగాకముందే ప్రభుత్వమెనే పోరుటకై ప్రభుత్వమును మరల నా బంధమునకై బలవంతము చేయవలెను. నాతో చమ ఏది కాకన్యోల్లంఘనోద్యమములో పిచక్ర్యత్యములు ఎంతమాత్రమును తగనివి.

నన్ను మరల బంధించి నాకు హరిజనసేవా కర్మను నిరాకరించునప్పుడు నాఅంతరాత్మ ప్రాణాంతోపవాసమును చేయుటకు నన్ను ప్రేరేపించుతమున నేనదాని నెంతమాత్రము చేయుదీయను. అయితే జరిగిన ఆగస్టు ౨౩ నాడు చేసినట్లు ప్రభుత్వమీరాగానే నన్ను వదలిపెట్టినను నేను తిరిగి ఉపవాసమును మానను.

ఈవిధముగ నాపై నేను విధించుకొన్న నిర్బంధములకు మద్దుతేదో నేను విశేషముగా తెలుపవలసియున్నది. నేను ప్రభుత్వమువారికి ఎదురుతిరిగి శాసనోల్లంఘనము చేయలేకున్నను, నేను విడుదలలో యున్నంతకాలము నాసలహాను కోరువారికి సలహా నిచ్చుచుండిగాని జాతీయోద్యమమును తప్పుమార్గములోనికి పోనియక అడ్డగించకుండాగాని ఉండజాలను. సత్యమును హింసచే కనుగొనుట కష్టమని నావిశ్వాసము. అహింసకే ము నాపాటికి వృద్ధినే పొందుచున్నది. జాతీయ స్వాతంత్ర్యమును పొందుటకు సత్యమును వెదకుటయని నాఅభిప్రాయము. భయానక పద్ధతులను బోధించువారు అవలంబించినను శోధింపబడువారు అవలంబించినను ఒకటే. వాటికి సరియైన జవాబు చెప్పగలిగినది హింసగాదనియు శాసనోల్లంఘనమే యనియు నానమ్మకము. కొబట్టి ఈవాక్యములలో వివరించిన దానికంటె ఎక్కువ నిర్బంధమునకు లోనగుటచే నేను నాయుతమునకు విరుద్ధముగ వర్తించినవాడ నగుదును. అందువలన ప్రభుత్వమువారు నన్ను విడువకయుండే యుండనిమ్ము నేను ఈ కాలమును హరిజనసేవ నుద్దేశించి, సాధ్యమగుపక్షమున నా ఆరోగ్యమునకు భంగము కలుగనంతవరకు నిర్మాణ కార్యక్రమ విధానమందును గడుపదలచి యున్నాను.

శాసనోల్లంఘనమువలెనే శాంతియు నా జీవితములో గొప్పభాగమని నేను ప్రత్యేకముగ చెప్పవలసిన పనిలేదు. నా స్వభావము విచారించినచో శాసనోల్లంఘనము చేయువాడు శాంతి అసాధ్యమైనప్పుడే అట్లు చేయును. కావున నామాటనమ్ముడు కేవలం నా విడుదలకాలములో గౌరవయుక్తమైన శాంతి సమ్మేళనముకై ప్రయత్నములను చేసెదను.''

—

స్వరాజ్యమనగా నేమి?

పండిత జవహర్లాలు గారి వ్యాఖ్య

గాంధిమహాత్ముని ప్రకటనతోపాటు జవహర్లాల్ నెహ్రూ పండితుడును ఒక ప్రకటన చేసిరి. అందులో మొదట తాను విడుదలయైన పిమ్మట జబ్బుగానున్న తల్లిగారివద్దకుపోయి కొంచెము వెనుకదిగానున్నదని సర్వసాధారణముగనే గాంధి మహాత్మునితో సంభాషించుటకై పోయిన విషయమును జవహర్లాలుగారు వర్ణించినారు. తర్వాత ఆసంభాషణల విషయమై తనకును మహాత్మునికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరముల రూపమున ప్రకటించుట మంచిదని సూచించి భావి కర్తవ్యమును గూర్చి ఇట్లు తెలిపినారు.

"చాల నీచస్థితియందుండువారికిని ఇతరులచే విశేషముగ బాధింపబడువారికిని స్వాతంత్ర్యము నిచ్చుట దప్ప స్వరాజ్యము మాటకు మరియొక నిజమైన అర్థము ఉండజాలదు. గాంధిగారికి ఎల్లప్పుడును అదేమాటను నొక్కి చెప్పినాను. అణగద్రొక్కబడిన జాతులవారినుండియే గాంధిగారికి బలము చేకూరినది. ఇండియాలోగాని విదేశీయులలోగాని విపరీతాభిప్రాయములు కలుగకుండుటకై మనము సాధింపవలసినదానిని స్పష్టముగా తెలుపవలసిన అవసరము కలదు.''

అంతమున ఈక్రింది మాటతో జవహర్లాలుగారి వాక్యములు ముగియుచున్నది.

'మాననీయుడగు నామిత్రుడొకడు అఖిల-ఇండియా-కాంగ్రెస్ కమిటీని సమావేశపరుప వలసినదని కోరినాడు. అట్లుచేయుట నాకు సంతోషమే. నిజముగా అడిగినప్పుడు అట్లుచేయుట నావిధి. అయినను ప్రస్తుత పరిస్థితులలో ఆసమావేశమును కూర్చుటకు చాలా చిక్కులు అటంకము లగుచున్నవి.'

సంస్కృతభాషయు దాని మాహాత్మ్యము

విద్వాన్. చిలుకూరు. మా! వెంకట రాఘవ చార్యులు వ్యాకరణ శిరోమణి!

ప్రస్ఫుటోచ్చారణముగల అక్షరములచేత అర్థమును బోధించు శబ్దజాలమే భాషయినబడును. భాషయనేపదము 'భాషవ్యక్తాయాంవాచి' అను ధాతువునుండి యుత్పన్నమైనది. ఇతరమైన యుపపదమును చేర్చక అనగా (తెనుగు, అరవము, కన్నడము) కేవలము భాషయనే పదమును మాత్రము ఉచ్ఛరించినయెడల అది సంస్కృతభాషనే పరామర్శించునుకాని ఇతరభాషలను పరామర్శించదు. పూర్వకాలములో సంస్కృతభాషకు వ్యాకరణముచేసిన పాణిని, వరరుచి, పతంజలి మొదలైన మహర్షులున్ను సంస్కృతభాషనే భాషయని వ్యవహరించియున్నారు. వాటిలో కొన్ని యుదాహరణములను చూపెదను. పాణిని ప్రోక్తమైనఅష్టాధ్యాయిలో "భాషాయాం సదవసశ్రువః" (౩-౨-౧౦౮) 'విభాషాభాషాయాం'[౬-౧-౧౮౧] 'స్థేచభాషాయాం' (౬ ౩-౨౦) వార్తికము 'భాషాయాం శాసియుధిదృశిధృషిమృషిభ్యోయుజ్వాచ్యః' అని సూత్రవార్తికములను తెలుసుకున్నవారు పరామర్శించవచ్చును. సంస్కృత భాషచేత వ్యవహరించిన యెడల చాలాపుణ్యము కలదని మహనీయులు చెప్పుచున్నారు. అరవము, హిందీ తెనుగు, కన్నడము మొదలైనభాషలకు ఆయాదేశవిశేషము లాధారముగా నుండుటవలన ఆయాభాషలు అచ్చటచ్చట విశేషముగా ప్రసిద్ధి జెందుచున్నవి. సంస్కృతభాష అట్టిదేశవిశేషము నవలంబించక పరబ్రహ్మమువలెనె భూలోకము, స్వర్గము, పాతాళము, వైకుంఠము మొదలైన లోకములను తన మహిమచే వ్యాపించుచు అంతట ప్రకాశించుచున్నది. ఈభాషకు నాశము లేనందున ఇది అమరభాషయని చెప్పబడియున్నది. మరణములేని భాషయనియు, దేవతులయొక్క భాషయనియు దీనియర్థము. బ్రహ్మహమూర్తులచేత నధిష్ఠింపబడిన ఆమోద, ప్రమోద, సమ్మోద అనే లోకములయందును, పరవాసుదేవాధిష్ఠితమైన వైకుంఠముయందును, ఆనందమునకు జన్మభూమియైన వైరాజమనే తైజసలోకమందును వ్యవహరింపబడు భాష సంస్కృతమే. దీనికివేరునిదర్శనమేల? చతుర్ముఖబ్రహ్మను నాభికమలమునందు ధరించి శ్లో. సృష్టింతతఃకరిష్యామి త్వామావిశ్యప్రజాయతే' అని జగత్సృష్టిచేయుమని బ్రహ్మకు నియమించిన శ్రీమన్నారాయణమూర్తి స్వయం హంసరూపియై చతుర్ముఖునికిం బ్రహ్మైకమై జగత్సృష్టికి సాధనముగా వారికి యుపదేశించిన వేదము సంస్కృతభాషా నిబద్ధమైనది సార్వజనము. తత్పూర్వకాండమైన కర్మకాండమునకు ఉపబ్రహ్మములైన ధర్మశాస్త్రములున్ను తదుత్తరభాగమైన బ్రహ్మకాండమునకు ఉపబ్రహ్మణములైన ఇతిహాస పురాణములున్న సంస్కృతభాషాస్వరూపములు గానే యున్న.

ZANDU Pharmaceutical Works Ltd. Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై


అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి

అన్ని రకముల ఔషధములు గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమందంతటను బహుళముగా వాడబడుచున్నవి.



సారిబాద్యరిష్టము

రక్తమును శుద్ధిపరచుటయందు మిక్కిలి ప్రసిద్ధి జెందినది. అశుద్ధ రక్తముచే గలిగెడు బహుమూత్రము, మేహవ్రణములు, గడ్డలు, పొడలు మచ్చలు, స్త్రీల వ్యాధులవల్ల కలిగెడు మేహవ్రణములు మూత్రకృచ్ఛములను చర్మ వ్యాధులను నిర్మూల మొనర్చును. గాన జనులు దీనిని గొప్పగా కొనియాడుచున్నారు.



అశోకారిష్ట

ఇది స్త్రీలకు జీవనశక్తి నిచ్చునట్టి ద్రావకము. ఈవుత్తమౌషధము స్త్రీలను పీడించు రక్తస్రావము తెలుపు, ఎరుపు, పసుపు, మున్నగు కునుము జాడ్యములను ఖండించుటలో ప్రసిద్ధి గాంచినది. స్త్రీల బలహీనత బోనడచి జీవనశక్తి నిచ్చి తేజస్సును కలుగ జేయును.

ఏజంట్లు:— డి. జె. పారెఖ్ అండ్ కో
స్టేషనురోడ్డు సికింద్రాబాదు.

మా వద్ద సమస్తమైన ఆయుర్వేదౌషధములు, షర్బతులు, మురబ్బాలు, గుల్‌ఖందులు అమ్మబడును.

ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

హెడ్డాఫీసు—బందరు

(స్థాపితము ౧౯౨౫)

కొలది సంవత్సరములలోనే మాకంపెని అద్భుతమగు అభివృద్ధిగాంచినది.

౧౯౩౨ సం॥ ఆఖరునకు

౧౯౩౨ లో భీమా మొత్తము [i. e. new business in 1932]	౧౫,౦౦౦౦౦
సాలీనా ఆదాయము	౨౭౫,౦౦౦
భీమాఫండు నిల్వ	౫.౦౦౦౦౦
పెట్టుబడులు	౬ ౦౦౦౦౦
ఖర్చులు	నూటికి ౧ మాత్రమే

నైజాం ఆంధ్రులందరును మాకంపెనీలోనే భీమాచేయుట ధర్మము
నైజాం రాష్ట్రమందంతటను పలుకుబడిగల ఏజంటు కావలెను
వివరములకు — గాదేపల్లి జగన్నాథం
చీఫ్ ఏజంటు—౫-౯ డి ఎనిరిగు స్ట్రీటు, రామకోటి హైదరాబాదు

సంస్థాన ప్రభువులు తమ అధికారములను ప్రజల కీయవలెను

అందరికి సమానహక్కులుండవలెను

ఇదియే దేశస్వాతంత్ర్యము

గాంధి జవహర్లాలుగార్ల అభిప్రాయములు

జవహర్లాల నెహ్రూ గారు ... ౧౯౩౮ వ తేది ... పత్రికలో ... ౧౯౩౮ వ తేది నాడు ప్రచురించబడినది ... జవహర్లాలు గారి లేఖయొక్కయు దానికి గాంధిగారి ప్రత్యుత్తరము యొక్కయు ముఖ్యాంశములు సంక్షిప్తముగా తెలుపబడుచున్నవి

రాజకీయ విషయములను గూర్చి తెల్పుచు జవహర్లాలుగారు దేశీయుల రాజకీయ వాంఛను కాంగ్రెసువారు తీర్మానించిన రూపమున పునరుద్ఘాటించినారు

ఆర్థికవిషయములలో కరాచి కాంగ్రెసు సమావేశము ప్రజల మూలహక్కులనుగూర్చి గావించిన నిర్ణయము ముఖ్యమైనదని తెల్పుచు ఆనిర్ణయ మూలములనకు తన విశేష వివరణము వ్రాయుచున్నారు జనసామాన్యము యొక్కస్థితిని బాగుచేసి వారి ఆదాయ వ్యయములను గౌరవదశకుదెచ్చి వారి స్వాతంత్ర్యము నీయవలెనన్నచో ఇండియాలో విశేష హక్కులను విశేషస్థితిని అనుభవించువారు వాటిని వదలుకొనవలెను వారికిగల విశేషాధికారములను గూడ వారు వదలుకొనవలెను. మఱియేవిధముగా జనసామాన్యము అభివృద్ధికి రాగలదో నేనూహింపజాలను కావున స్వాతంత్ర్య సంపాదన అనగా విశేషాధికారములను హక్కులను జనసామాన్య క్షేమమునకనుగుణముగా సవరించుటయే యగును ఈపని ఎంతమట్టుకు సాదింపబడునో అంతమట్టుకే స్వాతంత్ర్యము లభించినను ఏతరగతి వారినిగాని ఏవర్గము వారినిగాని నొప్పించుట మనకోరికగాదు హక్కులను అధికారములను సాధ్యమైనంత నెమ్మదిగాను మనస్సుకు విశేషము నొప్పి కలుగకుండాను తీసివేయవలెను. అయితే అభోగములనుండి వారిని తొలగించునప్పుడు జనసామాన్య క్షేమనష్టమును లెక్కపెట్టక విశేషహక్కులను అనుభవించువారికి నష్టము కలుగక తప్పదు. ఇప్పటికే అతి హీనస్థితిని బొందిన జనసామాన్యమునకుడుపశాంతిని కలిగింపవలెనన్నచో విశేషహక్కులను త్వరగా తీసివేయవలెను. నిజముగా నూచినచో ఇప్పుడు ఆర్థికశక్తి మహాశ్చర్యకరమైన వేగముతో పూర్వపరిస్థితులను మార్చివేయుచున్నది. జమీందారుల స్థితియు చాలహీనముగా నున్నది. వ్యవసాయదారుల స్థితి అంతకంటె హీనముగా నున్నది."

గుండబల్ల సభనుగూర్చి ప్రసంగించుచు జవహర్లాలుగారు దానివలని ఫలితములు ఇండియాకు సంబంధించిన సమస్యలను ఎంతమాత్రము పరిష్కరింపజాలవనియు, దానివలన విశేషహక్కులుగలవారు బ్రిటిషు ప్రభుత్వమువారి వెనుకచేరి ఇండియాలో వృద్ధిజెందుచున్న ఆర్థిక జాతీయభావమును ఎదిరించుటకే తోడ్పడుచున్నారనియు చెప్పుచున్నారు.

అంతర్జాతీయ పరిస్థితులను సరకుచేయక మారుమూల తొలగియుండుపద్ధతి ఇండియాకు సరి గతదనియు అజ్ఞాన వద్దతివలన ఇండియా కిప్పటికైనను హానికలుగ వచ్చుననియు జవహర్లాలుగారి అభిప్రాయము అయినను ప్రస్తుతము ఇతర దేశములతో పాటు ఇండియా పరుగెత్తలదనియు వారు చెప్పుచున్నారు

ఆఖరున కాంగ్రెసు విషయమై ఆనీగారును గాంధిగారును గావించిన ఏర్పాట్లను ఆమోదించుచు వాటివలన కాంగ్రెసు అభివృద్ధిచెందినట్లు కాదనియు వానివల్ల చాలకాలమునుండి కాంగ్రెసుపని చేయువారలు జైలుకు పోయినప్పుడు నమ్మదగని వారు నాయకులై కాంగ్రెసుకు చెడుపేరు తేకుండ చేయబడినదని జవహర్లాలుగారు సూచించుచున్నారు

గాంధిగారి ప్రత్యుత్తరము

గాంధిగారు జవాబువ్రాయుచు విశేషహక్కులను అనుభవించువారి స్థితి మార్చబడిననేగాని జనసామాన్యస్థితి బాగుపడజాలదనియు జవహర్లాలుగారు చెప్పిన దానినంతయు తాను ఒప్పుకొనుచున్నాను. సంస్థాన ప్రభువులు తమ అధికారములో ఎక్కువభాగమును ప్రజలతో పంచుకొని తమ పాలనక్రిందనుండు ప్రజలు వరించిన ప్రతినిధులైననేగాని ఇండియా అంతయు ఒక్కదేశము కాజాలదనియు చెప్పుచున్నారు

భారత జాతీయత అంతర్జాతీయతకు విరుద్ధముగా నుండరాదని జవహర్లాల నెహ్రూగారితో గాంధిగారు ఏకీభవించుచున్నారు. మరియు ఆనీగారి చర్యకు జవహర్లాలుగారు చెప్పిన అర్థమునుకూడ ఒప్పుకొని కాంగ్రెసువారు కొందరు శాసనోల్లంఘనము చేయక నిర్మాణ కార్యక్రమమున వ్రందించినను లోపములేదనియు రెండును సమానములే యనియు వ్రాయుచున్నారు

కిషన్‌గంజు ప్రజల మొఱ

సఫాయీవారి ఉపేక్ష

సదరు ఆ.. బహద్దరుగారికి విజ్ఞప్తి

హైద్రాబాదులోని కిషన్ గంజు మహారాజా శ్రీ కిషన్ ప్రసాద్ బహద్దరు ఎమినెంట్ ... గారి ... అయిన ... చెప్ప వగైరాలు ... చాదరఘాటు ... లంగాణి మ... ముందు ... గో ... కున గుంటలు ... ఉంటాయి ... ఆయి ... తోనే ... గుంట లోనిలిచి ... బురదలో ... గుంటలో ... ఇరుకుల ... మూగ ... దుర్వా... ఎందరో ... అవస్థపడుచుంటారు

... వత్సరము కిషన్‌గంజులోనే ... ప్రారంభమవుచుండని అందరికి తెలిసియున్నది ఆ ... దుర్వాసనయే కారణ

ఈ మహల్లాలో ... బీమారి అయితే ఎంత ... బురదకు ... బీమారి ... తీసుకపోవటము ... అందరికి తెలియును బీమారి ... పోయినను ... బాధపడుతుంది ... బాగుగాకనిచె ... జరిగిపోతారు

ఈ బాజారు ... ఎన్నిసారులో ... అయినది ... అవస్థలు ... సఫాయీగారికి దరఖాస్తులు ఇచ్చి ... నామీద దయరాలేదు

అందరి అధికారుల ... వ్రాసి ... చినాము

... గారికి నివేదన ... చేయు ... అకించి ... ఇ ... తొలగబడగలదని ప్రార్థించుచున్నాము

... బ్యాలలో ... వర్షాకాల ... చూచినచో ... తెలియు

ఇట్లు విధేయులు

కిషన్‌గంజు వాసి

గొల్లవాడు వెట్టిరోదన

—

హావభావము

18-9-33

—

(వె గ రావు)

కం. అకుల నలముల మేపుచు; నాకటిబాధలను దీర్చి యలసట బడకన్
మేకల గొఱ్ఱెల పిల్లల; చీకటిలో గడపి దొడ్డి చొంగట నుంటిన్.

గీ. కాననంబులు గుట్టలు గరకపాచ లుండు పొలముల తిలకించి యెండయనక
వానయనకను వడగండ్లుబడుచున్న నెత్తిగొంగడి విడువక మొత్తుకొనెడు
పిల్లను వీడజాలక నెల్లవేళ లెన్ని కష్టాలనైన సహించుచుండి
పెంచుకుంటిని ప్రతిరోజు ప్రియము బడుచు నెలలు వత్సరములు నెల్ల నిట్టివిధమె
పిల్లగుంపుల దొడ్డిలో బెట్టి పగలు చిన్న బుడతల నెండలో చెంతనునిచి
కులసతిని మధ్యపొలముల గూడద్రిప్పి గడపికొనుచున్న వాడ ముక్కారులందు
వేళపట్టున గుడచినవిధమెరుంగ యేనిశినిగూడ నిదురించుటే నెరుంగ
పగలు తోడేలు మెకముల బాధమెంచు రాత్రిచోరుల జీవపరాభవంబు
బడుచు గడ్డానకట్టను బాదుకొలిపి నిలచియుండుటె యెవ్వేళ నేర్చుకుంటి
కాలమేదైన కఱవులు గలుగుచున్న పెండ్లిపెండ్లాము బిడ్డల బెంచుకొనగ
జీవనంబిట్టిదే మాకు జీవరాసి లేనిగొల్లకు పుడమిని లేనివాడె
పెంట పొలముల జేర్చిన పంటబండు కలిమి బలిమియు పాడియు కనకమయము
సర్వకాలంబు గడియించు సాధనంబు దైవమిటుకీలి మాకిచ్చె ధనముబడయు
సంతసించుచు కాలంబు జరుపనీక దుష్టకాల ప్రభావంబు తోడుదెంచి
కొన్ని కష్టాల భరియించుచున్నవాడ గ్రామకరణంబు మునసబుగార్లవలన
పిలిచి యిమ్మంద్రు వెట్టికై పిల్లలైన వేగ నేత్సింది మార్గుల వెంటదరిమి.

కం. ఎరుగము రూకల పైసల నెరుగము నొక కానిడబ్బు నేపనికైనన్
దరిమిలనీయరు మొదలని కరణీకము కాటికట్టె గానొకపైనన్.

కం. ఊరికి యూరడి బలి పొలి పేరుకు నొకటొకటి గొఱ్ఱెపిల్లల నెన్నో
మారణము జేయజూతురు కారకులై గ్రామపెద్ద కరణములయ్యా!

గీ. వెట్టివారొచ్చి తనకున్న దిట్టతనము బయలుపడ హుంకరించుచు వండ్లుగొఱికి
గొల్లబోయడ రమ్మని కొదమమేక బట్టుకొని చరచుండ నే బతిమిలాడ
మంచిపోతును తెమ్మని మాకెదనగ చిన్నపిల్లల జూపించ చేయిరాక
త్రొక్కులాడెడు సమయాన చిక్కుదాని బట్టుకొనిపోవు చావడి పట్టి జేర
లోనగూర్చున్న నిడుపాటి మానభటుడు నిడువుగడ్డంబు పేర్వాలి నెత్తిమెట్ట
పైఖరిని జూప మొలకత్తి బయటజార హుం కృతులనల్పి బద్మాషు లుచ్చయనుచు
చిన్నదిది వద్దనుచు తనచేతబట్టి యెత్తివడవైచి వెట్టిని నెత్తిబాద
గోలసేయుచు నాథేడు గొణుగుకొనుచు గొల్లడీయకపోయెను కూడరమ్మ
పట్టితెచ్చెర చూపిన దిట్టదైన యనగ నిరువురు మామంచదనుక వచ్చి
యడచుచున్నను పరుగిడ దరిమివైచి మీ పటేలుకు చెప్పుకో మేక వదల
మనుచు గొనిపోవువారయ్య మాటరాక వచ్చి బాజారులోనుండి వాగినాడ
కటికివానికి యీమధ్య క్రతువుమయ్యె యాతడె తెంచ నాచావునందు గలదు
దానివదలగ బతిమాల దయగలంగి పోతుగొఱ్ఱెను తెమ్మని పోవుననిరి.
మాపటేలు కరణాలు మార్గులంత నిష్ఠవశితిని యీ వెట్టి కేమిసేతు
సెంతకాలంబు పీడించు నిన్నమొన్న వచ్చి యరగిన తెలుచూరివారికైన
జాగిపతులకు కులవేద నట్టి బీద కైన యీయకపోలిని యెట్టుగొల్ల
కైన ప్రయముకీయక కడకునెట్ట కీమగవలసె దైవమా యేమిసేతు
మురిపెముని బెంచుకొన్నను ముసలిగొఱ్ఱె బాయ వలసెను పైనున్న బట్టమడత
కనుల నీరును దుడచుచు కరణములను దిట్టజాలక వెట్టిపటేలు తిట్టు
భయము పీరియు వెనకంజ పడుగునెత్త నింటికేతెంచె యీగొల్ల యేడ్చువిసరే;

కం. కరణీక వృత్తి నలిపిన కరణంబే వ్రాసినట్టి కిథయిది యనగా
పరితాప పడితి పాపము హరిహరి యేరాజువవలు నాత్మ ప్రక్షుద్ధిన్.

కం. పశ్చాత్తాపము నొందితి నిశ్చయముగ పాపఫలము నే గనలేకన్
నిశ్చింతతోడ నేటికి నిశ్చింతుడనైతి వ్రాయ నిజమీవిధముగన్.

—

—

గోలకొండ పత్రిక

[illegible]

సోమవారము

రైతుల కష్టములు

[illegible]రాష్ట్రమందు మఱియు నీకాలమున రైతుల కెక్కువ క్షతి సన్నిహితమై పోయినది సాధారణముగా వారు నిరంకుశాధికార ప్రియులగు క్రింది ఉద్యోగుల [illegible] గుఱియగుచున్నారన మాట క్రొత్తది కాదు రహస్యమును కాదు. మన దయామయులగు మన ప్రభువుగారికి [illegible] తెలిసి రైతు విషయమున సర్కారు ఉద్యోగులు ఉదారభావముతో వర్తించవలెనని [illegible] రించునట్టి ఫర్మానులను [illegible] వారిదివరకు చేసియున్నారు.

ఈ చెప్పిన [illegible] బాధ గడచిన [illegible] సంవత్సరముల [illegible] వమైనది ధాన్యముల ధరలు పడిపోవుటవలన సర్కారి పన్ను కట్టుటయే భారమైయుండ క్రింది ఉద్యోగులను తృప్తిపఱచుటకు రైతులు [illegible] ఈ కాలమున దుర్భరమైనది. కరుణామయులగు ప్రభుత్వమువారు రైతులపై పన్ను భారమును తగ్గించు నుద్దేశ్యముతో [illegible] పన్నలో ఒక భాగమును మాఫి చేసి తర్వాత నొక [illegible] భాగమును బకాయింద్రాయ [illegible] యుండిరి. అయినను ప్రభువుగారి ఆజ్ఞ ఉల్లంఘించబడిన [illegible] మాకు కటిరెండు గ్రామముల నుండి [illegible] వచ్చి యుండెను. వానిలో నొకదానిని మా బుద్ధికి [illegible] తోచిన [illegible] ధలాంతరమున ప్రకటించుచున్నాము.

ఈ [illegible] పరిశీలించుటవలన తేలునది [illegible] రైతులు సాధారణముగా విద్యావిహీనులగుటచే [illegible] ఇతరుల [illegible] గుఱియగుట సంభవించుచున్నది. కాబట్టి [illegible] తుల అవస్థను పోగొట్టుటకు విద్యయే తగిన ఉపాయము. ప్రభుత్వము వారు అప్పుడప్పుడు వారి భారమును తీర్చుటకు చేయు తాత్కాలిక [illegible] తాత్కాలికోపశాంతిని మాత్రమే కలుగజేయును కాని తెలివి [illegible] పోనంతవరకు ఇది పరిహారము [illegible] కాదు.

[illegible] సందర్భము [illegible] పలుమారు [illegible] చెప్పియుండిన విషయము [illegible] దానిని మరల చెప్పవలసియున్నది. జనసామాన్యమునకు ముఖ్యముగ జ్ఞానము కలుగవలయునన్న మాతృభాషలో నిర్బంధ ప్రారంభ విద్యకు ఏర్పాటు [illegible] ఇండియా దేశమందు యితర రాష్ట్రములలో [illegible] మాతృభాషగా గలవారికి ఆ భాషలో విద్య నేర్పవలయునను పద్ధతి [illegible] ముగ్గురు [illegible] గా హైదరాబాదు రాష్ట్రములో అధికసంఖ్యాకులుగనున్న తెలుగు మాతృభాష గలవారును [illegible] రాష్ట్రము [illegible] మాతృభాషగా గలవారును [illegible] విద్యను నిర్బంధముగా [illegible] భాషలో నర్చుకొనవలసి వచ్చుచున్నది [illegible] వారి విద్యాపద్ధతులవలన తగినంత లాభము చేకూరలేదు. ఈ విషయమును సర్కారి అధికారవర్గము [illegible] గుర్తించినట్లు [illegible] వారు [illegible]

భాగవతము ఏకాదశస్కంధము

[illegible]

[illegible] శ్రీరామమూర్తి [illegible] చరిత్ర [illegible]

[illegible]

[illegible] తెచ్చియున్నారు

[illegible]

అనుమానము [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు —

(1) [illegible] అయ్యంగారు ([illegible])
(2) [illegible] గారు
(3) దేశముఖు [illegible] గారు
(4) [illegible] గారు
(5) సేఠ్ [illegible] దేవదాస్ గారు

[illegible]

[illegible]

రాప్రోలు సుబ్బారావు

[illegible]

బాలికల ఉన్నత పాఠశాల

రెకి లక్ష్మీనిలాళ్ సుల్తాను బజారు హైదరాబాదు

ధనరాభిక్ష

అయిదుసంవత్సరములకు పూర్వము స్థాపింపబడిన ఈపాఠశాల క్రమాభివృద్ధి కొంది ఇప్పుడు సంపూర్ణమైనటువంటి ఉన్నతపాఠశాల Highschool గా బనిచేయుచున్నది. దీనియందిపుడు ౧౮౫ మంది విద్యార్థినులు గలరు. స్త్రీలనిమిత్తము ప్రత్యేక విద్యావిధానము నేర్పరిచి వారిని ఉత్తమ గృహిణులనుగా సిద్ధముచేయుటె యావశ్యముగా గల పూనాలోని భారత మహిళావిశ్వవిద్యాలయము (Indian wonen'suniversitye) తో దీనిని జతపరచి ప్రవేశపరీక్ష [Matric] వరకు వర్గనిర్ణయమీ పాఠశాలయందు చేయబడినది. గతసంవత్సర మయిదుగురు విద్యార్థినులు ప్రవేశపరీక్ష కంపబడిరి. ఫలితములు తృప్తికరముగ నుండినవి. ఈసంవత్సరము మెట్రికుతరగతిలో ఎనమండ్రుగురు విద్యార్థినులు గలరు. పాఠశాల సమీపముననే బాలికల వసతిగృహము [Hostel] నెలకొల్పబడినది. ఈవిధముగా జిల్లాలలోనుండువారును, కుటుంబినులును పాఠశాల వలన లాభమును బడయుచున్నారు దీనియందు చిత్రలేఖనము, కుట్టుపని, సంగీతము, గృహనిర్వాహకత్వము, సంస్కృతము, మున్నగు వానిని గరపుట కేర్పాట్లు చేయబడియున్నవి. ఈరాష్ట్రమునందేగాక మొత్తము ఆంధ్రదేశమున కంతకును మాతృభాషద్వారా నున్నంతవిద్యను గరపునట్టి ఉన్నతపాఠశాల ఇదియొక్కటియే! ప్రభుత్వమువారి సహాయమింకను బడయలేదు గనుక దీనిని పోషించుభారము ఆంధ్రసోదర సోదరీమణులపైన గలదు. కేవలము స్త్రీవిద్యాభిమానుల ఉదారసహాయముపైననే దీనియభివృద్ధియంతయు ఆధారపడియున్నది. ఉన్నతపాఠశాలయొక్క అవసరములను దినము హెచ్చుచున్నవి. అనుభవజ్ఞులగు ఉపాధ్యాయినుల ఉదారసహాయముపైననే దీని యభివృద్ధియంతయు ఆధారపడియున్నది. ఉన్నతపాఠశాలయొక్క అవసరములను దినము హెచ్చుచున్నవి. అనుభవజ్ఞులగు ఉపాధ్యాయినుల వేతనములు, నౌకర్ల జీతములు, బోధనోపకరణములు, కఱ్ఱసామానులు, పటములు, గ్రంథాలయ శాఖావసరములు, పత్రికలు మున్నగువానికి కనీసము నెలకు ౫౦౦ రూపాయ లవసరమైయున్నవి. ప్రస్తుతము నెలచందా రూపమున వసూలగుచున్న మొత్తము ౧౫౦ రూపాయలే. విద్యార్థినుల వద్దనుండి బడిజీతము తీసికొనబడుటలేదు. ఉచితముగా విద్య నేర్పబడుచున్నది. గతసంవత్సరము మావిజ్ఞప్తి సంగీకరించి విద్యార్థినుల తల్లిదండ్రులును, సంరక్షకులును ధనరాశిన్నములనుపంపి కార్యనిర్వాహకులనుకృతజ్ఞతాబద్ధులనుగా నొనర్చియున్నారు. ఇట్లే ఈసంవత్సరముకూడా తాము

(౧) నెలచందాదారుల పట్టికలో తమపేరును చేర్పించిగాని లేక

(౨) వార్షిక విరాళమును దయచేసిగాని

(౩) ఒకేపర్యాయము ఆర్థికసహాయ మొనర్చిగాని

(౪) గ్రంథముల, పత్రికలను, ఇతరసామానులను దయచేసిగాని

( ) బీదవిద్యార్థినులకు విద్యార్థివేతనముల నిర్ణయించిగాని

(౬) ధనరాశిన్నములను యథాశక్తి పంపిగాని

తోడ్పడ ప్రార్థితులు.

ఇట్లు

బి. రామకృష్ణారావు బి. ఏ., ఎల్, ఎల్, బి.

మా. హనుమంతరావు

గౌరవకార్యదర్శులు

హైదరాబాదు

౧౫—౯—33

శోకప్రకటనము

[faded notice; only fragments legible] వారు ... తేదీన ... విషయము ... హాయిరాష్ట్ర ... జనతిననము ... దు ... కొర్యకమ ... నాగి ... తేదీ ... ప్రేమ ... కార్యక్రమము ... వివరములుగూడా ఏర గాంధీ ...

ఇట్లు

రావి వా య కార్యదర్శి వా నె ...

ప్రకటన

ఈక్రింద వివరింపబడిన తాడికొండ తాలూకా గ్రామాదుల యొక్క అబ్కారి మామిలా యున్న బెల్లకుమన్న చగఁ౪ ఆబ్కా ౧౯౪౨ ఫ బుధవారము రోజున సాయంత్రము ౫ గంటలకు శ్రీ రాజా శివరాజ బహద్దుర ధర్మవంతు అర్జా జహాసిగారి దేవిడిలో వేలముపాట సెచారవూర్తి కాగలదు. ఎక్కువపాటపెట్టినవారి పేరకొట్టివేయబడును. కావలసినవారు మోతెబరు జమానతు తీసుకొనిరాగలరు. వేలముయొక్క షరతులు ఆసమయముననే బహిరంగ పరచబడును.

గ్రామములు

౧ తాడికొండ. ౨. గాజులపేట. 3. ఉప్పలపల్లి. ౪ అనంతసాగరు ౫. మద్దిగట్ల. ౬. పలికిచర్ల. ౭. మామిడిమడ. ౮. సలకపూర్ ౯. మహమ్మదపూసెల్లి. ౧౦. తిర్మలాపల్లి. ౧౧. రావులపల్లి. ౧౨. అరివెనపల్లి. ౧౩. లింగంపల్లి.

ఇట్లు

కమిటి

మోతెమదు-

పల్లెటూరి ప్రజల నివేదనము

పట్వారీ పటాటోపము

అంచెలమీద విచారణ

(ఒక విలేఖరి)

ఇది అత్రాపుబల్దా జిల్లాలోని ఒక తాలూకాకు ప్రధాన స్థలము. ఈ తాలూకా పేరు „జునూబ్.'' జునూబి అనగా ఫారసీభాషలో „దక్షిణము'' అని అర్థము. ఈ గ్రామముక్రింద ౧౨ మజరాలు ఉన్నవి.

పాఠశాల

ఇచ్చట ప్రభుత్వమువారు పెట్టించిన పాఠశాలయొకటి కలదు. దివాని ఇలాకాలలో అనేకచోట్ల తాలూకా ప్రధానస్థలములలో మిడిలుస్కూల్లు ఉన్నవి. కొన్ని తాలూకాలలో హైస్కూల్లు ఉన్నవి. కాని షహాబాదు పాఠశాలమాత్రము ఎనుగు బొమ్మగులేకుండ ఒక విధముగానే యున్నది.

గుమాస్తా పట్వారి

సాధారణముగా పట్వారీల విషయములో రైతులకు షికాయతు ఉండనేఉంటుంది. ఎందువల్లనో! అదే పద్ధతిప్రైన ఈ ఊరి పట్వారీ—అనగా గుమాస్తా —పైనకూడా రైతుల కు షికాయతు ఉండెను. షికాయతులుకూడా సాధారణ మైనవే. (౧) పహాణి రకముకన్నా రైతులనుండి జమాబంది ఖర్చులక్రింద పదిపది రూపాయలు తీసుకొనుట (౨) ఇట్టి పైకముకు రసీదులు ఇవ్వుమని అడిగితే ఇయ్యకపోవుట. (౩) ఈయనయొక్క నోటలేని రైతుల బాధింపబడ్ర ప్రభుత్వము వహించిన ప్రభువుగారు గత ఆబకారిలో నాలుగవభాగము వసూలుచేయక అప్పులపేర వసూలుచేయుట (౪) ఇదేమని అడిగితే వసూలు ముల్కీ మీ తాలూకాకు కాదు ఇతర తాలూకాలకు అని జవాబు చెప్పి ఎగరగొట్టుట (౫) వసూలుచేసిన పైకముకు తక్కువరసీదులిచ్చుట వగైరా:

గ్రామస్థులు ఈ విషయమునకు దరఖాస్తులు మూడునాల్గు పర్యాయములు మాసమను సాహెబుగారికి సదరుల్ మొహతము బహాద్దరు గారికి ఇచ్చుకొనిరి. సదరుల్ మొహతము బహాద్దరు గారి ఆజ్ఞానుసారము మాసమను సాహెబుగారు అవ్వలుతాలూకదారు గారికి షికాయతు విచారణ చేయుటకు వ్రాసిరి. అవ్వలు తాలూకదారు గారు డివిజను ఆఫీసరు గారిని ఆజ్ఞాపించిరి. డివిజను ఆఫీసరుగారు తహసీలుదారుగారికి హుకుము దయచేసిరి. తహసీలుదారుగారు పేష్కారుగారికి విచారణచేయుటకాజ్ఞ అనుగ్రహించిరి! ఈ విధముగా హిమవత్పర్వతమునుండి జాలి సముద్రముఖము ప్రవహించి గంగా భవానివలె రైతుల షికాయతు పేష్కారుగారి సన్నిధికి వచ్చినది. పేష్కారుగారు మజరాలలో కొందరిని పిలిపించి విచారణ చేసిరట! కాని యింకను రిపోర్టు పూర్తి కాలేదట! పెద్ద అధికారు లెవరైనవచ్చి స్వయముగా విచారణచేసినచో మేము బుజువుచేసి న్యాయము పొందగలము. లేనిచో అసాధారణశక్తి సంపన్నులును దైవస్వరూపులగు కాలేదు. జనులకు సాధ్యము న్యాయము దృష్టి గుమాస్తా పట్వారీ విషయమున పేదరైతులకు న్యాయము కలుగుట కష్టమని వాపోవుచున్నారు!

గుమాస్తా పట్వారీగారి కడ్డ ఏదో విభూతికలదట! దాని మహత్వము అన్యులకనివార్యము దానినిధరించి పోయినచో ఎట్టి నేరమైనను మేకపిల్లయై పోవునని జనులలో వదంతి యుట! ఈ శస్త్రము బజారులలో అమ్మినచో మంచిదిగా నెకి రాగలదు.

ఇంక ఏమి యును తెలియదు. జనులందరు ఈ కష్టకాలములో షికాయతు చేయుచున్నప్పటికి, జనమునకన్యాయము కొంచెమైనను, ఈ గుమాస్తాను తొలగించి ఇంకొక గుమాస్తాను పెట్టుచేయుటలకైనది అనుగ్రహులకు అజయు నీ సరిపోయునా! కాని నాంకొత్త కాలములో ఇదేమి ఇల్లాలు వ్రాసినదిట. గుమాస్తాయు లాఫు ప్రభుత్వగారి యిలాకాలో [illegible] సేన [illegible] కైనను ఆ శాస్త్రము జారి [illegible] ఉంచిన్న విషయమున ప్రసరింపబడకట్టు అని [illegible]!

ఆంధ్రనిధి విరాళములు

ఆంధ్రనిధికగాను, కొవాకొండ వాస్తవ్యులగు ఈ క్రింద మహాశయులు, కేంద్రసంఘ ప్రచారకులగు శ్రీయుత మంత్రి ప్రగడ వేంకటేశ్వరరావుగారి ద్వారా దయచేసిన విరాళము లకు వందనశతముతో వందుకొనుచున్నాము.—

శ్రీయుత భూమారెడ్డి వకీలుగారు	రు. ౫
„ ముసిపు నరసింహారావు వకీలుగారు	౫
„ గంభీరరావు నరసింహారావువకీలుగారు	౫
„ లక్ష్మయ్య గుప్తగారు	౧
„ హనుమంతరావుగారు	౧
„ లక్ష్మణరావుగారు	౧
„ మోతే రామచంద్రరావుగారు	౨
„ ఆర్, శాస్త్రి వకీలుగారు	౧
„ గుడిమెళ్ల వేణుగోపాలాచార్యులుగారు	౧
„ యస్. ఎచ్. కులకర్ణిగారు	౧
మొత్తము	౨౩

కేంద్రసంఘ కార్యాలయము ఆంధ్రకుటీరము హైదరాబాదు } సురవరము ప్రతాపరెడ్డి, మా. హనుమంతరావు, కార్యదర్శులు.

నిర్మలలో అష్టావధానము

(ఒక విలేఖరి)

మొన్నటి భాద్రపద బహుళ చవితి శుక్రవారము పగలు గం ౪ కు ఇచట బ్రహ్మపురియను వీధిలో కాశీశ్వరదేవా యధర్మశాల యందు శ్రీమాన్ విద్వాన్ కవికేసరి బిరుదాంకిత వెంకట నృసింహాచార్య శాస్త్రులుగారిచే బ్రహ్మశ్రీ శ్రీధరశాస్త్రులుగారి యాజమాన్యమున ఆంధ్ర గీర్వాణ కవిత్వావధానము జరుపబడినది. సభలో, పి. డబ్ల్యు. డి. ఆఫీసర్లు, న్యాయవాదులు, స్కూలు టీచర్లు, మొదలగు తదితరోద్యోగులు, పౌరులు మొత్తము మూడు వందలకు పై పాలుగొనిరి. అవధానము ఈదేశీయుల కంతయు క్రొత్తయని చెప్పవచ్చును. ఎనిమిది విషయముల నేకకాలమున అనువుగా పద్యములలో చెప్పుచు విచిత్ర ధారణాశక్తిని కనపరచుటచే సభ్యులెంతయు సంతసించిరి. ఇట్టి యదృష్ట పూర్వావధానమునకు తగిన ప్రోత్సాహమొసగిన శ్రీ సుబ్రహ్మణ్యము (గుంటూరు) గారు వారి పరిచయముచే తగిన సహాయ సన్మానముల నొనర్చిన పీ. డబ్ల్యు. డి. ఉద్యోగులగు శ్రీయుత సుబ్రహ్మణ్యము మహాసద్ సాహెబ్ గారును, శ్రీయుత యి. రామచంద్రరావు హెడ్ క్లార్కు గారును, మ. రా. శ్రీ సుదర్శనరావ్ వకీలు దేశపాండ్యాగారును, మిగుల ప్రశంసనీయులు స్కూలుమాస్టరయ్యి యీ యుద్యమమునకు అధికశ్రద్ధతో తోడ్పడి మాయందరకు సరిపోయిన మరియు దర్శించిన మ. రా. శ్రీ. రామచంద్రరావుగారికి వాదన్యవాదము. పై సభ రాత్రి యేడుగంటలకు ముగిసెను. సభికులలో ముఖ్యులు పుష్ప మాలాలంకృతులుగా చేయబడిరి. తర్వాత యెల్లరకును టీపార్టీ జరిగెను.

శ్రీ ముక్తినాథ బ్రహ్మచర్యాశ్రమము — కంథంపాడు

శ్రీ నవరాత్రి మహోత్సవాహ్వాన విజ్ఞప్తి

కృష్ణా జిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట కు [illegible] మైళ్ళ దూరమునందున్న కంథంపాడు గ్రామములో [illegible] శ్రీ ముక్తినాథ బ్రహ్మచర్యాశ్రమమునందు [illegible] శ్రీ [illegible] ఆశ్వయుజ శు ౧ [illegible] ౧౦ [illegible] శ్రీ భగవత్పూజయును [illegible] సందర్భించి భగవత్కృపాదమును [illegible] శ్రీ స్వామిజీ [illegible] దర్శన సమువేశములచే పునీతులై [illegible] వలసినదిగా ఎల్లరను విన్నవించు ప్రార్థిస్తున్నాము

ఇట్లు విధేయుడు
కృష్ణ రామచంద్రరావు

హనుమకొండ వార్తలు

(స్వకీయ విలేఖరి)

కాలమానము

ప్రస్తుతము రెండుమూడు దినములనుండి ఇచ్చట వర్షము [illegible] కురియుచున్నది. ప్లేగుభయము [illegible] లోనున్న బీదజనులకును భాగ్యవంతులకును గూడ చెప్పరాని యిబ్బంది కలుగుచున్నది.

ప్లేగు

ప్లేగుభయము మాసంవత్సరము [illegible] నిర్ధారణకొప్పుడు లేకుండెను. శానిటరీ డిపార్టుమెంటువారి యేర్పాట్లు [illegible] టీకాల యేర్పాట్లున్ను [illegible] చేయబడినవి. ప్రజలకు ప్లేగన్నదేమో తెలుపుటకు [illegible] ఎలుకలు పడుటకు [illegible] కారణభూతమైనది [illegible] యున్నారు. [illegible] ఇప్పటి సివిల్ సర్జనుగారు [illegible] లో గొప్పదైన ఉస్మానియా కళాశాల [illegible] తెనుగు [illegible] స్కూలు [illegible] లో [illegible] పూర్వము [illegible] చున్నవి.

అధికారుల బదిలీలు

తెలుగు నార్మల్ స్కూలు మూపరింటెండెంటుగారున్న శ్రీయుత జలూరి వెంకట్రామయ్యగారు వర్ధని హైస్కూలునకు బదిలీఅగుటచే వారిస్థానమున శ్రీయుత [illegible] సూర్యప్రకాశరావుగారు (M. A. L. T.) నియోగింపబడి పని చేయుచున్నారు.

పూర్వము వరంగల్ హైస్కూలునకు హెడ్మాస్టరుగా నున్న మార్క్విస్ [illegible] గారు [illegible] ఉస్మానియా కాలేజిలోనికి పంపబడినారు. [illegible] కళాశాలలో ఇంగ్లీషు బోధించుచున్న [illegible] రావుగారు (బి. ఏ) [illegible]

[illegible]

[illegible]

దుధికారుల నిర్వహణము అంతరాత్మ బోధించినవిధముగ [illegible] స్వాతంత్ర్యమునకు [illegible] గలవారుగ [illegible] మొదలయినవారికి [illegible] వారి తెలియజేసి [illegible] వారి [illegible] ఆటపాటలు [illegible] మాట్లాడినవారు [illegible] ౧౦ [illegible] ఉస్మానియా కళాశాల [illegible] యేర్పాటు చేసినది

ఉస్మానియా కళాశాల

[illegible] కళాశాలలో [illegible] సంవత్సరము చదువు ఆంధ్ర [illegible] తెలుపుటకు [illegible] తెలుగు క్లాసులు [illegible] గారి [illegible] ఆంధ్ర [illegible] మీ కళాశాలయందు తెలుగు [illegible] శ్రీయుత వావిల శ్రీనివాసరావుగారి [illegible] బడి [illegible] సాగుచున్నది [illegible] యుత్సవపు యేర్పాటులు [illegible] నాటక సంఘములు తమ కార్యక్రమమును నిర్ణయించుకొనుచున్నవి.

ఆంధ్ర చారిత్రిక పరిశోధక మండలి

పైమండలి కార్యనిర్వాహక సంఘము గత ఆగస్టు ౧౧ వ తేదీని సమావేశమై పై సంఘమువారి [illegible] త్సవము చేయ తీర్మానించి, ఆ సమయమున సభ్యులుగా నుండ క్రింది వా[illegible] [illegible] యంగీకారము సంపాదించి [illegible] తీర్మానించిరి

(౧) మ రా శ్రీ [illegible] సుబ్బారావుగారు M. A. L. T. (రాజమండి)

(౨) [illegible] సూర్యనారాయణ రావుగారు హైకోర్టు వకీలు [illegible]

శ్రీయుత రాళ్లబండి సుబ్బారావుగారు [illegible] తెలియుట [illegible] వారికి [illegible] తెలుపబడినది

పై వారి [illegible] దీపావళి పండుగ [illegible] తీర్మానించుటకు [illegible] యున్నందున [illegible] పైసంఘము [illegible] కాక [illegible] మహాజ[illegible] కారణమునను [illegible]

పై సంఘోద్దేశ్యములను [illegible] రాజమహేంద్రవరపు [illegible] గ్రామములతో [illegible] దినవి

[illegible] సంవత్సరపు కార్యనివేదిక [illegible] [illegible] ములో [illegible] స్పష్టమయినది

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు.' అని వ్రాయుడు.

కోర్టు, ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునటుల మంచి షరతులు చేర్చి అందమగు కాగితముపై ముద్రించబడినవి ౧౦౦కి రు ౨ లు టపాఖర్చులు ప్రత్యేకము

ప్రామిసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి ౧౦౦కి రు ౨ లు. టపా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తుఫారములు, టికెటు బుక్కులు, ఆహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండముద్రాక్షరశాల

ట్రూపుబజారు, హైదరాబాదు

REG. No. N. 45

Reg. No. M. 2185

۹۱۹۔ ڈاکخانہ قاضی پیٹھ ضلع ورنگل۔
[illegible]

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda power Press, Hyderabad [illegible]